Downloaded From : http://www.cbseportal.com

# SAMPLE QUESTION PAPER (2018-19)

# తెలుగు

| | | |
|---|---|---|
| | TELUGU (A.P) | Marks: 100 |
| Class: XII | (Code: 107) | Time: 3 hrs |

## విభాగము – 1

1. అ . క్రింది పద్యపాదములలో ఏదైనా ఒక్కంటికి గణవిభజన చేసి లక్ష్య లక్షణ పూర్వకముగా సమాధానమిమ్ము. 5x1=5 మా

   i. గ్రామకుటీర కోటులను కాపురముండెడు కర్ష కాళికిన్

   ii. మేడిపండు చూడ మేలిమైయుండును
   పొట్ట విప్పి చూడ పురుగు లుండు

ఆ. క్రింది అలంకారములలో రెండింటికి లక్ష్య లక్షణ పూర్వకముగా సమాధానమిమ్ము. 2x5=10 మా

   i. రుద్రమ్మదేవి చండీశ్వరి దేవి అన్నట్లు జలజలా పారించు శాత్రవుల రక్తమ్ము.

   ii. మా నాన్నగారి మాటలే వేదమంత్రాలు.

   iii. హనుమంతుడు సముద్రములు దాటెను. మహాత్ములకు సాధ్యము కానిది లేదు కదా!

2. క్రింది ఆంగ్ల వ్యాసమును తెలుగులోనికి భావానువాదాన్ని చేయండి. 1x7=7 మా

*Every intelligent person is bound to have some aspirations, aims and ambitions in life. A life without an ambition can very well be compared to a ship without a rubber which falters and flounders on a tumultuous sea. Ambition infuses discipline and makes life meaningful. Of course, only having an ambition is not enough. A person should strive hard to achieve his or her ambition. Without making an effort a person cannot realize anything in life. Then his or her ambition will simply remain an idle dream.*

## విభాగము – 2

3. క్రింది అపరిచిత గద్యమును చదివి ప్రశ్నలకు సంక్షిప్తముగా సమాధానమును వ్రాయుము. 5x2=10 మా

మానవుల నిజమైన అభివృద్ధికి, మనో వికాసానికి కొలసూచికలు నైతిక విలువలు. నైతికవిలువలులేని వ్యక్తి జీవనం పూవులు పూయని ఉద్యానవనం. నైతిక విలువలు వ్యక్తుల శ్రేయస్సుతోపాటు దేశ సంస్కృతీ, సంపాదకు, మహోన్నత గుణ సంపదకు ఆలవాలంగా నిలుస్తాయి. జీవితం లో ఏది సాధించాలన్నా నిర్మలమైన మనస్సు అత్యంత ముఖ్యం. అందుకు తగిన రీతిలో నైతికజీవితం గడపడం ఎంతో అవసరం. నైతిక జీవితం వల్లనే మనిషి జన్మ సార్థకమౌతుందని భారతీయుల వేద



Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

పురాణాలు, ఇతిహాస, ఉపనిషద్గ్రంధాలు ప్రభోదిస్తున్నాయి. ప్రపంచంలోని అన్ని మతాలు ప్రత్యక్షంగాను పరోక్షంగాను నీతి సూత్రాలనే ప్రవచిస్తున్నాయి. చరాచర జీవరాశికి భూమి ఆధారమైనట్లు, సకల సద్గుణాలకు శీలమే అనగా నైతిక జీవనమే ఆధారమని **బుద్ధచరితం** చాటుతుంది. సత్య నిష్ఠతో జీవించడం, సర్వ ప్రాణుల యందు దయా గుణాన్ని కలిగి ఉండటం, సత్కర్మలను ఆచరించడం అనగా తల్లిదండ్రుల యందు ఆదరణ, గురువులు, పెద్దలయందు గౌరవం, పిల్లలయందు వాత్సల్యము, ఇరుగుపొరుగు వారియందు నిర్మలమైన ప్రేమ, దౌర్భాగ్యులు, అసహాయులయందు సేవాభావము మొదలైనవన్నీ నైతిక గుణాలే. వీటినే "సత్యంవద ధర్మం చర ", "సత్యమేవ జయతే", "ధర్మో రక్షతి రక్షితః" అని ఉపనిషత్తులు పేర్కొన్నాయి. హరిశ్చంద్రుడు, శ్రీరాముడు, ధర్మరాజు మొదలైనవారి నైతిక జీవన చరితను పురాణాలు ప్రవచిస్తున్నాయి.

**ప్రశ్నలు:**

i. మానవుని అభివృద్ధికి కారణ భూతమైన వేవి?

ii. జీవితం లో ఏదైనా సాధించాలంటే ఏమి అవసరం?

iii. నైతిక గుణాలంటే ఏమిటి?

iv. నైతిక గుణాలను తెలియజేసే గ్రంథాలేవి?

v. దేని నాచరించడం వల్ల మానవ జన్మ సార్థకమౌతుంది?

## విభాగము – 3

**4. క్రింది వానిలో ఏదైనా ఒక్కంటికి వ్యాసమును రాయండి.** **1x10=10 మా**

i. విద్యార్థులు –రాజకీయాలు ii. వన్య ప్రాణి సంరక్షణ iii. మాతృ భాషలో విద్యాబోధన

## విభాగము – 4

**5. క్రింది వానిలో ఏదైనా ఒక్కంటికి సందర్భ సహిత వ్యాఖ్యను రాయండి.** **1x4=4 మా**

i. అందుచే దేశ దేశములలోని విద్వాంసులు అతని ఆస్థానమునకు వచ్చు చుండిరి.

ii. నీ విప్పుడు ఏడవక పోతే నిన్ను మళ్ళి వర్క్యుహౌస్ లో పారేసి వస్తా.

**6. క్రింది ప్రశ్నలలో ఏమైనా రెండింటికి సమాధానమును రాయుము.** **2x5=10 మా**

i. యజమాని తనను నిర్లక్ష్యము చేస్తున్న వైనాన్ని పూర్వ వైభవాన్ని ఏ విధంగా వివరించింది?

ii. కవిగా, నవలాకారునిగా బాపిరాజు విశిష్టతను వివరించండి ?

iii. చార్లీ చాప్లిన్ వ్యక్తిత్వాన్ని విశదీకరించండి ?



Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE

Downloaded From : http://www.cbseportal.com

7. క్రింది ప్రశ్నలలో ఏదైనా **ఒక్కింటికి** సమగ్రముగా సమాధానమిమ్ము. 1x8= 8 మా

i. "పై పంట" నాటికలోని రైతు ఆర్థిక పరిస్థితులను పేర్కొనండి?

ii. "కనువిప్పు" నాటిక సారాంశము వ్రాయుము.

**8. క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యమును వ్రాయుము.** 1x8=8 మా

i. తడవేలోరి పుళిందరాజ! చనుమధ్యాహ్నంబు డాయంగన
యెడు నీవేళ శివార్చనంబునకు మాకేకాంతమై యుండగా
గడునీవుం గడు డస్సినాడవటవీపంక్తి ప్రచారంబులన్
విడు కోపంబిదె శాంతి గైకొనుము వాగ్వివాదమింతేటికిన్

(లేదా)

ii. హరిపెకలించితెచ్చివిహగాధిపుపై నిడియున్ముదంబునన్
సమర హరమౌళి చంద్ర సహజాతముబంధురగంధలుబ్ధష
ట్పరణపరీతమున్ సతతపల్ల పోషిత దేవజాతమున్
దరుణ ఫలాశపుష్పసముదాయసమేతము బారిజాతమున్

**9. క్రింది వానిలో ఏదైనా ఒక్కింటికి సందర్భ సహిత వ్యాఖ్యను రాయండి.** 1x4=4 మా

i. దానికి చిల్లులెన్ని లెక్క పెట్టావా?

ii. దానికి కాస్తోకూస్తో దయాధర్మం ఉన్నాయి.

**10. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక్కింటికి సమగ్రముగా సమాధానమిమ్ము..** 1x8=8 మా

i. అర్జునుడు కిరాతునితో పలికిన పలుకులెట్టివి ?

ii. నగర జీవితాన్ని గురించిన వర్ణానికి గల అవగాహనను వివరించండి.

**11. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమగ్రముగా సమాధానమిమ్ము.** 1x8= 8 మా

i. శతక లక్షణాల్ని తెలిపి ఏదైనా ఒక నీతి శతకములోని నీతుల్ని సోదహరణముగా వివరించండి.

ii. నాటక లక్షణాలను తెల్పి, వికాస దశలను విశ్లేషించండి.

**12. క్రింది కవులలో ఇద్దరిని గురించి సంగ్రహముగా తెల్పండి.** 2x4= 8 మా

అ. సాహితీ లోకంలో రాయప్రోలు సుబ్బారావు గారి స్థానం వివరించండి.

ఆ. ధూర్జటి కవి రచనా విధానమును తెల్పుము.

ఇ. అల్లసాని పెద్దన కవితవైభవము గురించి తెల్పండి.

* * * * * *



Downloaded From : http://www.cbseportal.com Courtesy : CBSE